ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధ్యక్షతన 12వ BRICS కమ్యూనికేషన్ల మంత్రుల సమావేశం పూణేలో జరుగుతోంది.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా - పశ్చిమ బెంగాల్‌లో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు.
3. "ప్రధాన్ మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ అభియాన్" పథకం కింద - రైతులకు కనీస మద్దతు ధర ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది.
4. మధ్యప్రదేశ్ లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

---------------------------------

**PUNE-BRICS MEETING**

కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధ్యక్షతన 12వ BRICS కమ్యూనికేషన్ల మంత్రుల సమావేశం పూణేలో జరుగుతోంది. BRICS సభ్య దేశాల కమ్యూనికేషన్ల మంత్రులను, ఉన్నతాధికారులను ఒకచోట చేర్చి, సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీస్, డిజిటల్ రూపాంతరం, ఆవిష్కరణలు, దృఢమైన డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఈ సమావేసంలో చర్చిస్తారు. స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణ, సహకారం, రూపాంతరం అనేది ఈ సమావేశం ప్రధాన ఇతివృత్తం. సాంకేతికతలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భవిష్యత్ నెట్‌వర్క్ లు, సైబర్ సెక్యూరిటీ, కెపాసిటీ బిల్డింగ్, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ కనెక్టివిటీపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ వేదిక BRICS సభ్య దేశాలకు అవకాశం కల్పిస్తుంది.

**NSD**

----------------------

**BRICS TOURISM MINISTERS MEETING**

భారత్ అధ్యక్షతన BRICS 2026 పర్యాటక మంత్రుల సమావేశం ఈరోజు జైపూర్‌లో ప్రారంభమవుతుంది. ఈ రెండు రోజుల సమావేశంలో BRICS సభ్య దేశాల పర్యాటక మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు. పర్యాటక రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. సుస్థిర, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి, సులభమైన ప్రయాణం, అలాగే పర్యాటక రంగంలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై చర్చిస్తారు.

**NSD**

----------------------

**AMIT SHAH - WB VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం నిన్న సాయంత్రం బాగ్‌డోగ్రా చేరుకున్నారు. బాగ్‌డోగ్రా విమానాశ్రయంలో ఆయనకు ముఖ్యమంత్రి సువేందు అధికారి, డార్జిలింగ్ ఎంపీ రాజు బిస్తా, పర్యాటక మంత్రి శంకర్ ఘోష్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అమిత్ షా ఈరోజు సిలిగురిలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సశస్త్ర సీమా బల్ ప్రధాన కార్యాలయంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 'చికెన్స్ నెట్'గా ప్రసిద్ధి చెందిన సిలిగురి కారిడార్‌పై జరిగే రెండు సమావేశాలకు కూడా ఆయన హాజరవుతారు. మధ్యాహ్నం, కవాఖలి మైదానంలో భారతీయ న్యాయ సంహితపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను కేంద్ర హోంమంత్రి ప్రారంభిస్తారు. ఈ ప్రదర్శన కొత్త క్రిమినల్ చట్టం గురించి అవగాహన కల్పించడంపై దృష్టి పెడుతుంది. ఈరోజు సాయంత్రం పార్టీ నేతలు, కార్యకర్తలతో కూడా అమిత్ షా సమావేశమవుతారు.

**NSD**

----------------------

**PM-SECRETARIES MEETING**

పరిపాలన నిర్వహణలో సరికొత్త దృక్పథాలను తీసుకురావడానికి ప్రభుత్వ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, యువత మధ్య మెరుగైన సంబంధాలు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యదర్శులతో ప్రధానమంత్రి నిన్న తన నివాసంలో మూడవ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దాలనే దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచించాలని కార్యదర్శులను కోరారు. అధికారులు సేవా భావంతో, ఒకరికొకరు సహకరించుకుంటూ పనిచేయాలన్నారు. రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రపంచ స్థాయిలో దాన్ని మరింత పోటీతత్వంతో తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, AI సామర్థ్యాలను మానవ నైపుణ్యంతో మిళితం చేసే వినూత్న మార్గాలను అన్వేషించాలని మోదీ కోరారు. సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడానికి, దీర్ఘకాలిక దృక్పథంతో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సమగ్ర ప్రభుత్వ విధానం, మెరుగైన సమన్వయం, వినూత్న ఆలోచనలు, సమిష్టి యాజమాన్యం అవసరమని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

----------------------

**GOVT - PM AASHA**

"ప్రధాన్ మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ అభియాన్" పథకం కింద – చిన్న, సన్నకారు రైతులకు కనీస మద్దతు ధర ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. వినియోగదారులకు ధరల స్థిరత్వాన్ని కాపాడుతూనే, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఈ పథకాన్ని 2018 సెప్టెంబర్‌లో ప్రారంభించారు. ఈ పథకం కింద బడ్జెట్ కేటాయింపులు ఏడేళ్లలో క్రమంగా పెరిగినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో ఈ పథకం కింద వాస్తవ వ్యయం దాదాపు 5 వేల 400 కోట్ల రూపాయలు ఉండగా, 2026-27 నాటికి దానిని 7 వేల కోట్ల రూపాయలకు పైగా పెంచారు. రైతులకు ఆదాయ భద్రత కల్పించడం, ధరల హామీ విధానాలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం

పెడుతున్న ప్రత్యేక దృష్టికి ఇది నిదర్శనమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------

## AMIT SHAH - VANDE MATRAM

కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'వందేమాతరం' పూర్తి గీతానికి బదులుగా కేవలం రెండు చరణాలను మాత్రమే ఆలపించాలనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు. మీడియాతో మాట్లాడుతూ.... ఈ నిర్ణయం పార్లమెంటు చేసిన చట్టాన్ని బహిరంగంగా ధిక్కరించడమేనని, ఇది దేశ వ్యతిరేక చర్య అని అమిత్ షా పేర్కొన్నారు. 1937లో లాలూచీ రాజకీయాల కోసం కాంగ్రెస్ 'వందేమాతరం' గీతాన్ని రెండు భాగాలుగా విభజించిందని ఆరోపించారు. 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రక తప్పిదాన్ని సరిదిద్ది, పూర్తి గీతానికి చట్టపరమైన గుర్తింపును ఇచ్చిందని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం లాలూచీ మార్గాన్నే అనుసరిస్తోందని అమిత్ షా ఆరోపించారు.

**BYTE-AMIT SHAH**

**NSD**

----------------------

## PM - JAPAN DEFENCE MINISTER

భారత్ లో పర్యటిస్తున్న జపాన్ రక్షణ మంత్రి షింజిరో కొయిజుమి నిన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశంయ్యారు. ఈ సమావేశంలో భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి గల ఆవిష్కరణలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సమృద్ధిని పెంపొందించడంలో భారత్-జపాన్ రక్షణ, భద్రతా సహకార ప్రాముఖ్యతను మోదీ చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా' నినాదం కింద సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి కోసం, ముఖ్యంగా రక్షణ రంగంలో భారతీయ కంపెనీలు, స్టార్టప్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి జపాన్‌కు ఉన్న అవకాశాలను ప్రధాని వివరించారు.

**NSD**

-----------------------

**IMD-WEATHER**

మధ్యప్రదేశ్ లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల పాటు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అలాగే రాబోయే మూడు రోజులలో అండమాన్ నికోబార్ దీవులు, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది.

**NSD**

-----------------------

**DAY HOCKEY- WORLD CUP**

నెదర్లాండ్స్ లోని ఆమ్‌స్టల్‌వీన్‌లో FIH హాకీ వరల్డ్ కప్ రెండవ పూల్ తొలి దశ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు నెదర్లాండ్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. పూల్-ఇ నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. అంతకుముందు ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి పూల్- డి మ్యాచ్ డ్రాగా ముగించిన భారత్ - రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లింది.

**NSD**

-----------------------

**IMRAN KHAN - HOSPITAL**

పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్, ఇస్లామాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్ష తరువాత, రావల్పిండిలోని అడియాల జైలుకి తిరిగి తీసుకొచ్చారు. ఇమ్రాన్ ఖాన్, మానసిక ఆందోళనతో బాధపడుతున్నారని వైద్యులు నివేదిక సమర్పించిన

నేపథ్యంలో, రెండు రోజుల్లో ఆయనను ఆసుపత్రికి తరలించాలని ఈనెల 18న సుప్రీమ్ కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు అర్ధరాత్రి తరువాత షిఫా అంతర్జాతీయ ఆసుపత్రికి తరలించారు.

**NSD**

----------------------

**NEELAM DP-I 21.08.2026**

**GOVT - PM AASHA**

The government has taken several initiatives to ensure that the benefits of the Minimum Support Price (MSP) reach all farmers, including small and marginal farmers. One major initiative is the Pradhan Mantri Annadata Aay Sanrakshan Abhiyan (PM AASHA). The scheme was launched in September 2018 to ensure remunerative prices for farmers while maintaining price stability for consumers. Union Agriculture and Farmer Welfare Ministry said that under the scheme, the budget allocation has steadily increased over the years. In 2024-25, the actual expenditure under the scheme was around five thousand 400 crore rupees, which has been raised to over seven thousand crore rupees in 2026-27. The Ministry said, this reflects the government's focus on ensuring income support for farmers and strengthening price assurance mechanisms.

**<><>DIPENDRA/1111**

**NEELAM DP II 21.08.2026**

**DAY HOCKEY- WORLD CUP**

In Hockey, the Indian Women’s team will take on the Netherlands in their opening match of the second pool phase of the FIH World Cup in Amstelveen, the Netherlands today. The match is scheduled to begin at 9:30 PM Indian Standard Time. Under the new format, the top two teams from Pool E will qualify for the semifinals.

Earlier, India advanced to the second round after playing out a goalless draw against England in their final Pool D match at Amstelveen yesterday. Both teams created chances but failed to score, while India’s defence remained resolute throughout the match. The draw secured a crucial second-place finish in Pool D for the Salima Tete-led side. <><>

**RUPESH/CB/1103 HRS**

**SHUKLA::DIVYA MP-I**
**21.08.2028**
**AMIT SHAH - VANDE MATRAM**

Union Home Minister Amit Shah has criticised the Congress Working Committee's decision to sing only two stanzas of 'Vande Mataram', instead of the full rendition. Talking to the media, Mr Shah said that the decision amounts to an open defiance of the law enacted by Parliament and is anti-national. Mr Shah claimed that in 1937, the Congress had divided 'Vande Mataram' into two parts for the sake of appeasement. He said that on the 150th anniversary of 'Vande Mataram', the Central Government corrected this historic mistake and gave the full song legal recognition. Mr Shah alleged that under the leadership of Rahul Gandhi, the Congress is once again following the path of appeasement for vote-bank politics.

**BYTE-AMIT SHAH**

**<><>CB/SAKLEN/0725**

**SHUKLA::DIVYA MP-I**
**21.08.2028**
**AMIT SHAH - WB VISIT**

Union Home Minister Amit Shah arrived in Bagdogra yesterday evening on a three-day visit to West Bengal. He was received at Bagdogra Airport by Chief Minister Suvendu Adhikari, Darjeeling MP Raju Bista, and Tourism Minister Shankar Ghosh among others. More from our correspondent:

**(V/C-SANDIPON DASGUPTA)**

"***Union Home Minister will take part in a series of programmes in Siliguri today. He will lay the foundation stones for several projects at the headquarters of the Sashastra Seema Bal, or SSB. He is also scheduled to attend two meetings on the Siliguri Corridor, popularly known as the 'Chicken's Neck'.***
***In the afternoon, the Union Home Minister will inaugurate an***

***<u>exhibition on the Bharatiya Nyaya Sanhita, or BNS at Kawakhali ground. Chief Minister Suvendu Adhikari and other state ministers will accompany him. The exhibition will focus on creating awareness about the new criminal law and continue till 26th of this month.</u>***

***<u>Mr Shah is also scheduled to meet party leaders and workers this evening. Two review meetings on issues concerning the hills and internal security is scheduled for tomorrow.Sandipon Dasgupta RNU Kolkata."</u>***

**SANDIPON DASGUPTA, KOLKATA, MAIL/0722**

**NEELAM DP-I 21.08.2026**

**DAY BRICS-COMM MINISTERS MEET**

12$^{th}$ BRICS Communications Ministers Meeting chaired by Union Communications Minister Jyotiraditya Scindia is underway in Pune. It brings together Communications Ministers and senior representatives from BRICS member countries to deliberate on strengthening cooperation in Information and Communication Technologies (ICTs), digital transformation, innovation and resilient digital infrastructure. The theme of the meeting is Innovate, Cooperate and Transform (ICT) for a Resilient Future.

The event provides a platform for BRICS member countries to exchange views on emerging technologies, digital public infrastructure, future networks, cybersecurity, capacity building and inclusive digital connectivity. The deliberations will also focus on advancing practical cooperation and sharing best practices to support digital transformation across BRICS countries and the wider Global South.

**NEELAM/1141**

**NEELAM DP II 21.08.2026**

**IMRAN KHAN - HOSPITAL**

Pakistan's former Prime Minister Imran Khan was shifted back to Adiala Jail in Rawalpindi this morning, after undergoing a medical

examination at a private hospital in Islamabad. Khan was moved to Shifa International Hospital after midnight in compliance with the Supreme Court's order on August 18 directing that he be transferred there within two days, after a medical report submitted before it said he was suffering from "level three plus" anxiety.

In a social media post, Information Minister Attaullah Tarar confirmed that the former premier had been taken back to Adiala Jail after being examined at the hospital. Earlier, Khan's international media spokesperson Zulfi Bukhari had confirmed that the Pakistan Tehreek-e-Insaf (PTI) founder had been shifted from Adiala Jail to Shifa International Hospital following the Supreme Court order. Khan had been lodged in Adiala Jail in Rawalpindi, he was arrested on August 5, 2023, on multiple charges, including corruption, and has remained in custody since then. <><>

**RUPESH/PTI/1106 HRS**

**SHUKLA::DIVYA MP-I**
**21.08.2028**

**BRICS TOURISM MINISTERS MEETING**

The BRICS Tourism Ministers’ Meeting will begin in Jaipur today under India’s BRICS Chairship 2026. Tourism Ministers and senior officials from BRICS member countries will participate in the two-day meeting, which will focus on strengthening cooperation in the tourism sector. Key areas of discussion will include sustainable and responsible tourism, skill development, seamless travel, and the use of technology and Artificial Intelligence in tourism. The meeting follows the BRICS Tourism Working Group meeting held in Jaipur on the 19th and 20th of August. The ministerial meeting is expected to further strengthen tourism cooperation among BRICS countries and promote greater tourist movement and people-to-people exchanges.

**DR JITENDRA DWIVEDI, JAIPUR, MAIL/0729**

**SHUKLA MP-I 21.08.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for very heavy rainfall over Madhya Pradesh for today. The

IMD forecast heavy rainfall conditions over Uttarakhand, Western Uttar Pradesh, Himachal Pradesh, Jammu-Kashmir, Odisha, Sub Himalayan West Bengal and parts of North East India for the day. The Met Department predicted thunderstorm accompanied by lightning and gusty winds over Andhra Pradesh, Karnataka, Rajasthan, Jharkhand, Tamil Nadu, Puducherry and Andaman and Nicobar Islands till tomorrow.

In Delhi, IMD has forecast a generally cloudy sky with a spell of light rainfall today.

**SAKLEN/0700**

**PM - JAPAN DEFENCE MINISTER**

Japan’s Defence Minister Shinjiro Koizumi, who is on an official visit to India, called on Prime Minister Narendra Modi yesterday. During their meeting, Mr Modi shared his vision for further strengthening the Special Strategic and Global Partnership between India and Japan and highlighted the importance of India-Japan defence and security cooperation in furthering peace, stability and prosperity in the Indo-Pacific and beyond. The Prime Minister outlined opportunities for Japan to partner with Indian companies and start-ups in the defence sector, particularly for co-development and co-production under the aegis of ‘Make in India.’ Defence Minister Koizumi briefed Mr Modi about the progress in bilateral defence cooperation and reaffirmed the Government of Japan’s continued commitment towards deepening ties with India.

Prime Minister Modi also recalled his detailed discussions with Japanese counterpart Sanae Takaichi during her visit to India for the 16th India-Japan Annual Summit in July this year. Mr Modi also appreciated the steady momentum in defence collaboration between India and Japan.

Sharing a social media post, Mr Modi said that they had an excellent conversation on deepening defence and security ties between India and Japan. The Prime Minister noted that the Special Strategic and Global Partnership between the two nations is an important anchor for peace, stability and prosperity in the Indo-Pacific and beyond.

## PM-SECRETARIES MEETING

Prime Minister Narendra Modi chaired the third high-level meeting with Secretaries to the Government of India at his residence yesterday and discussed the future action agenda of Ministries and Departments dealing with Infrastructure and Connectivity, Security, External Affairs, and Governance. He urged Secretaries to think with a long-term perspective on how the country's future should be shaped. Calling for greater interoperability and effective use of data, Mr Modi noted that data is a national asset and a resource for the future. The Prime Minister added that silos are not merely an organizational problem but also a problem of mindset. He further urged officials to work with a spirit of belongingness. Highlighting the importance of informal interaction and building team spirit among officers, Mr Modi called for greater engagement between government departments, universities and young people to bring fresh perspectives in policymaking. He also emphasized the need to further strengthen the country's defence industry and make it more competitive at global level. Citing examples of experiences of the COVID-19 pandemic and the West Asia crisis, he said that such coordination mechanisms should become a natural part of the government's work culture. Mr Modi also called for effective use of Artificial Intelligence while ensuring human intervention and for exploring innovative ways of combining the capabilities of AI with human expertise. Prime Minister concluded by reiterating the need for a whole-of-government approach, greater coordination, innovative thinking and collective ownership to address complex challenges and shape India's future with a long-term perspective.

During the meeting, the Secretaries shared their experiences on sectoral priorities, emerging challenges and implementation issues. Cabinet Secretary, Secretaries of key Ministries and Departments, and senior officials from the Prime Minister's Office attended the meeting